క్లుప్తంగా

శ్రీవిరూపాక్షి మారెమ్మకు ప్రత్యేక పూజలు



విశేషాలంకరణలో మారెమ్మ అమ్మవారు

పుంగనూరు: పట్టణంలోని శ్రీవిరూపాక్షి మారెమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేజ పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకం అనంతరం అమ్మవారిని విశేషంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై చలిపిండి, చల్లముద్దతో దీపాలు వెలిగించి, మొక్కులు చెల్లించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

అర్జీలను సత్వరం పరిష్కరించాలి

పులిచెర్ల(కల్లూరు): స్పందనలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి ఎంపీడీఓ సుగుణమ్మ సూచించారు. మంగళవారం కల్లూరు–2 సచివాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని తెలిపారు. ఈఓ యుగంధర్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కుమారస్వామికి విశేష పూజలు



సదుం: దర్శనానికి వేచి ఉన్న భక్తులు

సదుం: మండల కేంద్రంలోని శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక అభిషేక పూజలు, అలంకరణలు జరిగాయి. శ్రీస్వామి, అమ్మవార్ల దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

చలివేంద్రం ఏర్పాటు

సోమల: స్థానిక రెవెన్యూ కార్యాలయం ఆవరణలో మంగళవారం చలివేంద్రం ప్రారంభించారు. తహసీల్దార్ శ్యాంప్రసాద్‌రెడ్డి సూచనల మేరకు చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు డీటీ ప్రకాష్‌బాబు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం దీన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

2500 మందికి రంజాన్ కానుక



కానుక పంపిణీ చేస్తున్న కిరణ్ కుమార్‌రెడ్డి

పలమనేరు: వి.కోట మండలం కొంగాటం పంచాయతీ చింతల ఎల్లాగరం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత కొట్ల కిరణ్‌కుమార్‌రెడ్డి తన సంస్థ కిరణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రంజాన్ కానుక పంపిణీ చేశారు. కొంగాటం పంచాయతీలోని 2500 మంది ముస్లింలకు తోఫాను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఏటా రంజాన్ తోఫా అందజేస్తున్న తెలిపారు.

పాము కాటుతో మహిళ మృతి



ప్రభావతి(ఫైల్)

పుంగనూరు: పట్టణంలోని మేలుపట్లకు చెందిన ప్రకాష్ భార్య ప్రభావతి (55) పాముకాటుకు గురై మంగళవారం మృతి చెందింది. పొలంలో పని చేస్తుండగా పాము కాటు వేసింది. వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు

రొంపిచెర్ల: జాతీయ ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకానికి రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని ఏపీవో బాల మురళి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఒక రైతుకు ఐదు ఎకరాల వరకు అనుమతి ఇస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల వరకు మొక్కలకు నీరు, ఎరువుల బిల్లులను చెల్లిస్తామని తెలిపారు. గతంలో రైతు రెండు ఎకరాల్లో పండ్ల తోటకు ఉపాధిలో బిల్లులు పెట్టి ఉంటే, మూడు సంవత్సరాల తర్వాత మళ్లీ మూడు ఎకరాలకు పెట్టుకోవచ్చని తెలిపారు. పైసా ఖర్చు లేకుండా పండ్ల తోటలను పెంచుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాలకు టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

పలమనేరు: పలమనేరు పరిరక్షణ సమితి కార్యాలయంలో మంగళవారం టీబీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఆరునెలల పాటు పౌష్టికాహారాన్ని అందించే క్రమంలో భాగంగా కందిపప్పు, గోధుమపిండి, శెనగలు, కోడిగుడ్లు తదితరాలను అందజేశారు. దాతలు సీతారామయ్య, శేగు నరసింహులు శెట్టి, నాగరాజు, పీఏస్ అధ్యక్ష కార్యదర్శులు సుబ్రమణ్యం పిళ్లై, పోలీసు నరసింహులు, ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే అజెండా



పుంగనూరు: కరపత్రాలు అందజేస్తున్న మైనారిటీ సెల్ సీమ జిల్లాల ఇన్‌చార్జి ఫక్రుద్దీన్‌షరీఫ్

పుంగనూరు: పేదల సంక్షేమమే అజెండాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని మైనారిటీ సెల్ రాయలసీమ జిల్లాల ఇన్‌చార్జి ఫక్రుద్దీన్‌షరీఫ్ తెలిపారు. పట్టణంలోని రహమత్‌నగర్‌లో మంగళవారం జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని కౌన్సిలర్లు సాజిదాబేగం, సాజిదాతో కలసి నిర్వహించారు. అలాగే నానబాలవీధిలో కౌన్సిలర్లు కిజర్‌ఖాన్, నయీంతాజ్, ఆవులవాండ్లవీధి, తాజ్‌మహల్‌రోడ్డు ప్రాంతంలో కౌన్సిలర్ అర్షద్ అలి, మక్కా కమిటీ డైరెక్టర్ ఖాదర్, వైఎస్సార్ ఆర్టీసీ మజ్దూర్ అధ్యక్షుడు జయరామిరెడ్డి నిర్వహించారు. కొత్తపేటలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి జయకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కౌన్సిలర్లు, గృహసారథులు ఆయా వార్డుల్లో కరపత్రాలు పంపిణీ చేసి, స్టిక్కర్లు అంటించారు. ప్రశ్నలకు సమాధానాలు సేకరించి, ముఖ్యమంత్రి సెల్‌కు మిస్‌డ్‌కాల్ ఇప్పించారు. మహబూబ్‌బాషా, ఖాదర్‌బాషా, జావీద్ పాల్గొన్నారు.

మరోసారి మద్దతు ఇవ్వాలి

రామకుప్పం: మండలంలోని రామకుప్పం, కెంచనబల్ల, ముద్దనపల్లె, బందార్లపల్లెలో ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలసి వైఎస్సార్ సీపీ నేతలతో కలసి పార్టీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలతో ముఖాముఖి చర్చించి అభివృద్ధి కార్యక్రమాల కొనసాగింపునకు జగనన్న మరోసారి సీఎం కావడానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.

ఈ ప్రభుత్వం సేవలను గుర్తించండి

సదుం : మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వహించారు. గత ప్రభుత్వానికి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి సంక్షేమ పథకాల అమల్లో ఉన్న తేడాను వివరించారు. ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు.

ఇంటింటి ప్రచారం

పులిచెర్ల(కల్లూరు): మండల కేంద్రమైన పులిచెర్లలో మంగళవారం జగనన్నే మాభవిషత్తు–మానమ్మకం నువ్వేజగన్ కార్యక్రమంలో సర్పంచ్ రాణెమ్మ పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు.

పథకాల లబ్ధిపై ప్రచారం

శాంతిపురం: మండలంలో మఠం, వెంకటేష్‌పురం గ్రామాల్లో నాయకులు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. బాబు హయాంలో అమలుకు నోచుకోని హామీలు, జగనన్న అందిస్తున్న పథకాలను వివరించారు. జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న, సర్పంచ్ మురళి, ఎంపీటీసీ సభ్యులు చంద్రప్ప, బాబురెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు నిసార్, పార్టీ గ్రీవెన్స్ సెల్ కన్వీనర్ అశ్వత్ బాబు, సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ సోము పాల్గొన్నారు.

చారాల పంచాయతీలో

చౌడేపల్లె: మండలంలోని చారాల పంచాయతీ ఓడులపేటలో జగనన్నే మాభవిష్యత్తు, మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దామోదర రాజు పార్టీనేతలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. మాజీ సర్పంచ్‌లు రాధాకృష్ణారెడ్డి, గోవిందయ్య, మాజీ ఎంపీటీసీ సుబ్రమణ్యం, ఉపసర్పంచ్ సురేంద్రరెడ్డి, నాయకులు శ్రీనాథరెడ్డి, రవి,విష్ణువర్ధన్, అల్లాభక్షు, ముస్తాఫా, భాస్కర్‌రెడ్డి, శేషాద్రి, మహేంద్ర, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పథకాల లబ్ధి

కుప్పంరూరల్: మండలంలోని కంగుంది పంచాయతీలో జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ తిమ్మోజీగౌడు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పథకం పారదర్శకంగా వలంటీర్ల ద్వారా లబ్ధిదారుడికి నేరుగా అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.



పుంగనూరు: కౌన్సిలర్ కిజర్‌ఖాన్ ఇంటింటి ప్రచారం



సదుం: రెడ్డివారిపల్లె కార్యక్రమంలో నాయకులు



కుప్పం రూరల్ : కరపత్రాల పంపిణీ



పుంగనూరు : కౌన్సిలర్ అర్షద్‌అలి, జయరామిరెడ్డి ప్రచారం



పులిచెర్లలో కరపత్రాల పంపిణీ



శాంతిపురం: మఠంలో కరపత్రాల అందజేత



రామకుప్పం : ముద్దనపల్లెలో ప్రచారం



చౌడేపల్లెలో నాయకుల ప్రచారం

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి

పుంగనూరు: మండలంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో రాజేశ్వరి, తహశీల్దార్ సీతారామన్, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డితో కలసి సమావేశం నిర్వహించారు. సచివాలయాల వారీగా జగనన్న కాలనీలు, రూ. 20 లక్షలతో చేపట్టిన పనులు, ఆర్‌బీకేలు, పెండింగ్ సమస్యలపై సమీక్షించారు. మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి నిర్వహించిన పల్లెబాట, గడపగడపకు కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారంపై చర్చించారు. మంత్రి ఆదేశాల మేరకు రెండు నెలల్లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి, ప్రారంభోత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సూచించారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకూడదన్నారు. కొందరు కార్యదర్శులపై ఆరోపణలు వస్తున్నాయని, అవి పునరావృతంకాకుండ చూడాలని హెచ్చరించారు.

రెండో విడత 756 ఇళ్ల మంజూరు



మాట్లాడుతున్న ఎంపీడీఓ రాజేంద్ర

రొంపిచెర్ల: రొంపిచెర్ల మండలానికి రెండవ విడత రూ.13.60 కోట్లతో 756 ఇళ్లు మంజూరు అయినట్లు ఎంపీడీవో రాజేంద్ర తెలిపారు. మంగళవారం కార్యాలయంలో ఇళ్ల నిర్మాణాలపై హౌసింగ్, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించారు. 484 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలకు భూమి కొనుగోలు చేసి ఇళ్ల పట్టాలను ఇస్తున్నామని తెలిపారు. బొమ్మయ్యగారిపల్లె గ్రామ పంచాయతీలో 113 మంది, రొంపిచెర్లలో 371 మందికి పట్టాలు ఇస్తామని తెలిపారు. 272 మంది లబ్ధిదారులకు స్వంత స్థలాలు ఉన్నాయని తెలిపారు. ఇళ్ల పనులను లబ్ధిదారులు వెంటనే చేపట్టాలన్నారు. మొదటి విడత 1,267 ఇళ్లకుగాను ప్రభుత్వం 16.20 కోట్లు ఖర్చు చేసిందన్నారు. 706 ఇళ్ల పనులను పూర్తి చేశారని తెలిపారు. హౌసింగ్ మండల ఏఈ యోగానంద్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెట్టు కూలి చూడి ఆవు మృతి



సోమల: మండలంలోని కందూరు పంచాయతీ పగడాలవారిపల్లెలో మంగళవారం చెట్టు కూలి చూడి ఆవు మృతి చెందడం విషాదం నింపింది. ఎండ ఎక్కువగా ఉండడంతో గ్రామానికి చెందిన వెంకటరమణ చూడి ఆవును ఇంటి సమీపంలోని చెట్టుకింద కట్టేశాడు. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఉన్నట్టుండి చెట్టు కూలి ఆవుపైన పడింది. సమీపంలోని ప్రజలు గుర్తించి చెట్టును పక్కకు తొలగించి, ఆవును రక్షించారు. అప్పటికే ఆవు మృతి చెందింది. ఈ ఆవు విలువ రూ.60 వేలు అని బాధితుడు వాపోయాడు. చూడి ఆవు మృతితో గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు. బాధితుడిని అధికారులు ఆదుకోవాలని కోరారు.

రేపు మండల సమావేశం

శాంతిపురం: మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ హేమమాలిని తెలిపారు. మండల సచివాలయ సమావేశ హాలులో జరిగే ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన సమాచారంతో హాజరు కావాలని పేర్కొన్నారు.

ఉపాధి బహిరంగ వేదిక

ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు మండల సచివాలయ మైదానంలో సమావేశం ప్రారంభం అవుతుందని తెలిపారు.

మాగాండ్లపల్లెలో అగ్ని ప్రమాదం

పుంగనూరు: మండలంలోని మాగాండ్లపల్లెలో మంగళవారం నాగభూషణంరెడ్డికి చెందిన నీలగిరి చెట్ల తోటలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. తోటపై విద్యుత్ తీగలు ఉన్నాయని, వాటి రాపిడికి మంటలు చెలరేగినట్లు అగ్నిమాపకశాఖాధికారి సుబ్బరాజు తెలిపారు.

రోడ్ల నిర్మాణాలకు రూ.20 లక్షల మంజూరు

రామకుప్పం: రోడ్ల నిర్మాణాలకు జిల్లా కలెక్టర్ రూ. 20 లక్షలు మంజూరు చేశారు. మండలంలోని పెద్దతండా సర్పంచ్ మోహన్‌నాయక్ మంగళవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను కలసి పంచాయతీ పరిధిలోని సమస్యలపై వినతిపత్రం అందజేశారు. పెద్దతండా, చిక్కపల్లితండా, గుట్టూరు తండా పరిధిలోని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరడంతో తక్షణమే రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. కలెక్టర్‌ను కలసిన వారిలో వైఎస్సార్ సీపీ నేతలు చిన్న రాజునాయక్, నవీన్ నాయక్ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో షబ్-ఏ-ఖదర్

సదుం: మండలంలోని ముస్లింలు షబ్–ఏ–ఖదర్ పండుగను మంగళవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, జాగారం చేశారు. ఖురాన్ పఠించారు. మసీదులో దువ్వా చేశారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

సోమల: మండలంలో ఖాళీగా ఉన్న మూడు వలంటీర్ పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీఓ నాగరాజ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమల– 1, ఇరికిపెంట–1, పొదలగుంటపల్లె సచివాలయ పరిధిలో ఒక పోస్టు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తుకు ఈనెల 23వ తేదీ తుది గడవని తెలిపారు. వివరాలకు ఆయా సచివాలయాల్లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

కల్వర్టును బాగు చేయండి

పలమనేరు: మున్సిపాలిటీలోని ఆరో వార్డులో దెబ్బతిన్న కల్వర్టును అధికారులు బాగు చేయాలని కౌన్సిలర్ శారద కోరారు. మంగళవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఈ విషయమై తాను పలు సార్లు మున్సిపల్ సాధారణ సమావేశాల్లో విన్నవించినా అధికారులు పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఈ సమస్య కారణంగా ఆ ప్రాంతంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనితెలిపారు.

ప్రొబేషన్ డిక్లరేషన్‌పై హర్షం



కేక్ కట్ చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

పలమనేరు: రెండో విడత ఎంపికైన గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణ ఉత్తర్వులపై గంగవరం మండల కార్యాలయం వద్ద ఆ మండలానికి చెందిన సచివాలయాల ఉద్యోగులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్జీవోస్ సంఘం అధ్యక్షుడు ఆనంద్‌బాబు, సచివాలయాల సంఘ నేత హరిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రొబేషన్ డిక్లరేషన్ ఉత్తర్వులపై గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు మురళీనాథ్ మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

పారదర్శకంగా పథకాల లబ్ధి



సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

పెద్దపంజాణి: అర్హతే ప్రమాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పథకాలను పారదర్శకంగా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మంగళవారం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులుతో కలసి మండలంలోని తుర్లపల్లి సచివాలయ పరిధిలోని తుర్లపల్లె, టి.కొత్తూరు, గుమ్మరాజుపల్లె, మల్లసముద్రం, నగిరేపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 394 గృహాలకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఎమ్మెల్యే వివరించారు. సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందజేశారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా తుర్లపల్లె సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకు వచ్చి పారదర్శకంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. పేద ప్రజలందరూ ఆర్థికాభివృద్ధి సాధించాలన్నాదే సీఎం జగనన్న లక్ష్యమని, అందు కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా సీఎం సుపరిపాలన అందిస్తుంటే, ఓర్వలేక ప్రతి పక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వంలో తమ్ముళ్ల జేబులు నిండితే, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేదల కడుపు నిండుతోందని వివరించారు. టీడీపీ పాలనలో పింఛన్ల కోసం వృద్ధులు కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, నేడు ఇంటి వద్దకే వలంటీర్లు ఒకటో తేదీనే వెళ్లి అందిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెప్ప, పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సుష్మకీర్తి, వైస్ ఎంపీపీలు జీడీ బాబు, అంజమ్మ, సింగిల్ విండో చైర్మన్ ఓబుల్ రెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు హరినాథ్, ఏఎంసీ డైరెక్టర్లు ఎర్రబల్లి శ్రీనివాసులు, సురేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శులు తమ్మిరెడ్డి, సుహేబ్, సర్పంచ్‌లు మురళి, రమేష్, రవికుమార్, భాస్కర్, మాజీ సర్పంచ్ అమరనాథ్, ఎంపీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి, నాయకులు రాజారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మండీ సుధ, అమరనాథరెడ్డి, మార్కొండయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్సీ భరత్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్: ముఖ్యమంత్రి వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటికీ సంక్షేమ లబ్ధి అందుతోందని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మంకలదొడ్డి పంచాయతీ మంకలదొడ్డి, కుల్లాయప్పకొటాలు, ఉప్పుకుంట, చంద్రానగర్, కోనాయికుంట, అత్తూరుకొటాలు, అత్తూరు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ గ్రామాల్లో 323 ఇళ్లకు వెళ్లి ఈ మూడేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించి సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని చెప్పారు. ఇది గిట్టని ప్రతిపక్షాలు అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. పేదలు ముఖ్యమంత్రిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారన్నారు. కుప్పం నియోజక వర్గాన్నే ఉదాహరణగా తీసుకుంటే గత ప్రభుత్వ హయాంలో 600 ఇళ్లు మాత్రమే ఇచ్చారని, జగనన్న పాలనలో మూడున్నర సంవత్సరాల్లో 4 వేల గృహాలు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రతి పక్ష నాయకుడి నియోజక వర్గమని చూడకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు.

ఇఫ్తార్ విందు : వి.మిట్టపల్లి మసీదులో ఎమ్మెల్సీ భరత్ మంగళవారం సాయంత్రం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. అంతకు ముందు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల అభ్యున్నతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ‌రెడ్డితోనే సాధ్యమైందని తెలిపారు. సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ ఆముదా మోహన్, షౌకత్, కోడెప్ప పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో జాగ్రత్తలు అవసరం



పలమనేరు : అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది



కుప్పం : ఫైర్ సిబ్బంది అవగాహన

పలమనేరు: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక అగ్నిమాపక సిబ్బంది పెట్రోలు బంకు సిబ్బంది, వాహనదారులకు మంగళవారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. జాగ్రత్తల కరపత్రాలను పంపిణీ చేశారు. ఫైర్ ఆఫీసర్ మనోహరన్, సిబ్బంది పాల్గొన్నారు.

పుంగనూరు: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఐదోరోజు మంగళవారం ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని గ్యాస్ డెలివరీ బాయ్స్‌కు, చదళ్ల గ్రామంలో మహిళలకు గ్యాస్ వినియోగంపై అవగాహన కల్పించారు. ముందు జాగ్రత్తలు పాటిస్తే ప్రమదాలను అరికట్టవచ్చని తెలిపారు.

కుప్పంరూరల్: వేసవికాలంలో పెట్రోల్ బంకుల వద్ద జాగ్రత్తలు అవసరమని కుప్పం అగ్నిమాపక అధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కుప్పం పట్టణంలోని భారత్ బంకు వద్ద సిబ్బంది, వాహనదారులకు అవగాహన కల్పించారు. పెట్రోల్ ఫుల్ ట్యాంకు పట్టకూడదని, సెల్‌ఫోన్లు మాట్లాడుతూ పెట్రోల్ పోయించు కోరాదని వాహనదారులకు సూచించారు. బంకుల్లో సేఫ్టీ మెజర్‌మెంట్స్ తీసుకోవాలని సూచించారు. ముందు జాగ్రత్తలే శ్రీరామరక్ష అని తెలిపారు. సిబ్బంది, రామ్మూర్తి, మణి, సత్య, లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

23న కంటి వైద్య శిబిరం

సదుం: స్థానిక శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఈనెల 23న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, అరవింద్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి, కంటి ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారని తెలియజేశారు. అవసరమైన వారిని ఉచిత ఆపరేషన్లకు ఎంపిక చేస్తారన్నారు. శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్ జిరాక్స్ తీసుకురావాలన్నారు.